www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025



ఘనంగా 'లిటిల్ ఎల్లి' వార్షికోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

లిటిల్ ఎల్లి స్కూల్ 11వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పిల్లలు సెల్‌ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని, చిన్నపిల్లల్లో సైతం ఇది అధికంగా ఉందన్నారు. తల్లిదండ్రులు సెల్లుకు పిల్లలను దూరంగా ఉంచి, ఇతరత్రా రంగాలలో ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కర్ణాకర్ రెడ్డి, ఆ స్కూల్ అధినేత వైష్ణవి, ఎస్ వి యు రిటైర్డ్ ప్రొఫెసర్ మునీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మా 'లెక్కలు' మాకుంటాయ్...!

కోర్టు ఆదేశాలు బేఖాతర్
వీవోఏల పట్ల కూటమి నేతల తీరిది
వంతపాడుతున్న 'వెలుగు' అధికారులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'ఇది మంచి ప్రభుత్వం' అంటూ ఓ పక్క కూటమి ప్రభుత్వం ఊదరగొడుతోంది.. మరోపక్క స్కీం వర్కర్లను పొమ్మంటూ పొగబెడుతోంది.. ఇది తమ ప్రభుత్వమనీ, తాము చెప్పిందే జరగాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. ముఖ్యంగా తొట్టంబేడు మండలంలో కొందరు కూటమి నేతల రాజకీయ వేధింపుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన సంఘమిత్రలు కోర్టు కెక్కిన నేపథ్యంలో తమ అధికారం ముందు కోర్టు ఉత్తర్వులూ ఓ లెక్కా..!! అంటూ ధిక్కారానికి సైతం వెనకాడటం లేదు. వీరికి వెలుగు శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు వంతపాడుతుండడంతో కొత్తగా నియమించుకున్న వీవోఏలకు జీతాలు చెల్లించేయడం..! గ్రామ సమాఖ్యల తీర్మానాలు లేకనే ఆన్ లైన్లో పాత సంఘమిత్రల స్థానంలో కొత్త సంఘమిత్రల పేర్లను ఎక్కించేయడం చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయమని అడిగితే ఇది మా ప్రభుత్వం.. మేం చెప్పిందే జరగాలని తెగేసి చెప్తుండటం గమనార్హం.

మా 'లెక్కలు' మాకుంటాయ్!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయి.



SOCIETY FOR ELIMINATION OF
Mobile Book Keep
Note: Please Upload 10 th class Marks list /10 th class TC
VOA EDITING

District	Tirupati	Mandal	Thottambedu		
VOA Data					

Sno	VOA Name	SHG Name	Aadhar Card Number	Gender	Father/husband Name	Age
1	Shalini	Nagooraiah Shg	262466191081	F	Subramanyam	23

శ్రీకాళహస్తి నియోజకవర్గం లో పెద్ద సంఖ్యలో స్కీం వర్కర్లను తొలగించడం జరిగింది. మరీ ముఖ్యంగా తొట్టంబేడు మండలంలోని వెలుగు శాఖలో పనిచేస్తున్న 12 మంది సంఘమిత్ర లపై రాజకీయ వేధింపుల కారణంగా వేటుపడింది. వీరిలో ముగ్గురు సంఘమిత్రల తప్ప తక్కిన వారంతా దళితులే కావడం గమనార్హం. వీరంతా గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా, కూటమి నేతలకు వ్యతిరేకంగా పనిచేశారన్న అక్కసుతో తప్పుడు ఫిర్యాదులు చేసి మరీ తొలగించేశారు. వీరికి వెలుగు అధికారులు చక్కగా సహకరించారు. రాజకీయ వేధింపులతో తొలగించబడ్డ సంఘమిత్రల్లో ఐదుగురు కోర్టుకెళ్లి తమకు అనుకూలంగా ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అయినా వారిని విధుల్లోకి రానివ్వకుండా కొందరు కూటమి నేతలు మోకాలడ్డుతున్నారు. కొణతనేరి-2లో సంఘమిత్ర గా పని చేస్తున్న సరస్వతిని రాజకీయ వేధింపులతోనే పక్కన పెట్టారు. ఆమె కోర్టుకెళ్లి తనకనుకూలంగా ఉత్తర్వులు తెచ్చుకుంది. అయితే గుర్రప్ప నాయుడుకండ్రిక గ్రామానికి చెందిన ఓ కూటమినేత నువ్వు కోర్టుకెళ్ళినా.. అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేదనీ, మా 'లెక్కలు' మాకు ఉంటాయంటూ తెగేసి చెప్పడం గమనార్హం.

వంతపాడుతున్న వెలుగు అధికారులు

తొట్టంబేడు మండలంలోని కొందరు కూటమి నేతలకు వెలుగు శాఖలో పని చేస్తున్న కొందరు అధికారులు వంతపాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు నెలలుగా సంఘమిత్రలకు వేతనాలు చెల్లించకున్నా తమ రాజకీయ పలుకుబడితో కొత్తగా నియమించుకున్న కొందరు సంఘమిత్రలకు వెలుగు అధికారులు రెండు నెలల జీతం చెల్లించేయడం ఇందుకొక ఉదాహరణ. ఇదే కాకుండా సెప్టెంబర్ నెలలోనే తొలగించిన సంఘమిత్రల స్థానంలో కొత్తగా నియమించుకున్న వారి పేర్లను వెలుగు అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేయించారు. దీంతో బాధిత సంఘమిత్రలు కోర్టుకెళ్లడంతో తాజాగా గ్రామ సమాఖ్యలకు గతేడాది డిసెంబర్ 30న నోటీసులు పంపి సంఘాల లావాదేవీలు, సంఘమిత్రల ఎంపికపై ఆహ్వానం పలకడం మరో ఉదాహరణ. సంఘమిత్రల అంశంలో అధికారులు, రాజకీయ నాయకుల ప్రమేయం ఉండరాదని కోర్టు తమ ఆదేశాల్లో స్పష్టంగా చెప్పినప్పటికీ తొట్టంబేడు మండలంలో మాత్రం అందుకు భిన్నంగా అధికారులు, కొందరు కూటమినేతలు వ్యవహరిస్తుండడం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి.

వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ఆరు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలి
నిరసన దీక్షకు సిఐటియు సంఘీభావం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న కందారపు మురళి

గ్రామవార్డు వలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు మాసాల వేతనాలను తక్షణం వారి ఖాతాల్లో వేయాలని, బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, తక్షణం రూ.10వేలు వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కర్యాదర్శి కందారపు మురళి డిమాండ్ చేశారు. తిరుపతి సబ్‌కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వలంటీర్లు శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కందారపు మురళి, వలంటీర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు టి.రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు ప్రచార సభల్లో వలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి ఇపుడిస్తున్న ఐదువేలు వేతనం సరిపోదని, పదివేలు ఇస్తామని స్వయానా చంద్రబాబునాయుడే అనేకమార్లు మీటింగుల్లో చెప్పారన్నారురు. ఆ హామీని తక్షణం అమలు చేయాలన్నారు. తీరా కూటమి ప్రభుత్వం అధజకారంలోకి వచ్చిన తరువాత వలంటీర్ల సేవలను పక్కన పెట్టి, వారికి వేతనాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు బలవంతంగా రాజీనామా చేయించిన వారిని సైతం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 50 ఇళ్లకు ప్రభుత్వం తరపున వారికి కావాల్సిన సర్టిఫికెట్లను, పథకాలను నేరుగా ఇంటికి తీసుకెళ్లి ఇస్తున్న వలంటీర్లను పక్కన పెట్టడం అన్యాయమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో వలంటీర్లను ఉపయోగించుకున్నట్లయితే ప్రజలందరూ ఎక్కువమంది రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకునేవారన్నారు. రానున్న రోజుల్లో పెద్దఎత్తున వలంటీర్లను తీసుకునేంత వరకూ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి.సుబ్రమణ్యం, కె.వేణుగోపాల్, ఎస్.జయచంద్ర, పి.బుజ్జి, పి.సాయిలక్ష్మి, ఎం.నరేంద్ర, పి.రమేష్, వలంటీర్ సుప్రజ, మురళి పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల్లో...
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం

శ్రీకాళహస్తిలో...

ప్రజాశక్తి - యంత్రాంగం

జూనియర్ కళాశాలల్లో ప్రతిష్టాత్మకంగా జిల్లావ్యాప్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమయ్యింది. అయితే తొలిరోజే చంద్రగిరి నియోజకవర్గంలో విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అవడంతో విమర్శలను ఎదుర్కొంది.

పిచ్చాటూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.ఇలంగోవన్‌రెడ్డి, ఎంఇఒ హేమమాలిని ప్రారంభించారు. పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యంగా ఉండాలని మంత్రి నారా లోకేష్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఢిల్లీబాబు, ఎంఇఒ 2 యుగంధర్‌రాజు, మాజీ సర్పంచి పద్దురాజు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో.. మండలంలోని కమ్మకండ్రిగలోని చేకూరి నాగమనాయుడు ఎర్రమ్మల హైస్కూల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఒ ఇందిర, ఎంఇఒ మార్కొండయ్య నాయుడు, జయవేలు అందించారు.

నాగలాపురం... జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచి సుధా చిన్నదొరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యసనాలకు బానిస కాకుండా బాగాచదివి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఎంఇఒ బాలయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వరం

శ్రీకాళహస్తి : రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం నిరుపేద విద్యార్థులకు ఓ వరమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బందమ్మ అన్నారు. శనివారం ఆమె ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించారు. స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.

పుత్తూరులో... ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఇఒలు విద్యార్థులతో కలిసి భోం చేశారు. ప్రిన్సిపాల్ రఘు, డివైఇఒ ప్రభాకర్‌రాజు, ఎంఇఒ తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, పట్టణ నాయకులు జీవరత్నం నాయుడు పాల్గొన్నారు.

కోటలో.. బాలుర ఉన్నత పాఠశాలలోని ఇంటర్ విద్యార్థినులకు ఎంపిటిసిలు సురేష్, షేక్ శంషుద్దీన్, యానాటి నారాయణ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందించారు. ఎంఇఒ దారా మస్తానయ్య పాల్గొన్నారు.

'ఫుడ్‌పాయిజన్' బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

చంద్రగిరి ఎంఎల్‌ఎ పులివర్తి నాని కార్యక్రమానికి వస్తారని హడావిడిగా ఉడికీ ఉడకని అన్నం పెట్టి విద్యార్థుల ఫుడ్ పాయిజన్‌కు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ఉపాధ్యక్షులు తేజ, ప్రధాన కార్యదర్శి భగత్‌రవి డిమాండ్‌చేశారు. ఈ ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే శనివారం చంద్రగిరి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అక్కడ వండకుండా, పక్కనే ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో వంట చేయించారన్నారు. కార్యక్రమానికి ఎంఎల్‌ఎ పులివర్తి నాని హాజరు కానున్నారని హడావిడి చేశారన్నారు. అన్నం చాలకపోవడంతో ఉడికీ ఉడకని భోజనం పెట్టడం వల్ల పాఠశాల విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయ్యిందన్నారు. ఆరో తరగతి చదువుతున్న దీపిక అమ్మాయికి రక్తపు విరేచనాలు అయ్యాయన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్‌చేశారు. ఈ విషయమై ఎంఎల్‌ఎ పులివర్తి నాని స్పందిస్తూ ఉడికీ ఉడకని అన్నం తినడం వల్ల విద్యార్థులు అజీర్ణానికి గురయ్యారన్నారు. భవిష్యత్‌లో ఇలా జరగకుండా అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు.

చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి : సిఐటియు

ఎమ్మెస్ అగర్వాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -పెళ్లకూరు

ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో లేబర్ అధికారులు జోక్యం చేసుకుని వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం, ఇండస్ట్రియల్ కారిడార్ ప్రెసిడెంట్ అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవ హరించిన యాజ మాన్యంపై చర్యలు తీసుకుని క్రిమినేల్ కేసులు పెట్టాలన్నారు. పరిశ్రమలో ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, చెన్నయ్ ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చి కార్మికులు పనిచేస్తుండగా, వారికి కనీస భద్రతా చర్యలు చేపట్టకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ కారణంగానే రెండు రోజుల క్రితం జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఒకరు మృతిచెందారని, మరో ఐదుగురు తీవ్ర గాయాలతో చెన్నయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. పరిశ్రమలో ఉన్న వర్కర్లకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెసుకున్నారు. వారికి చట్ట ప్రకారం రావాల్సిన రాయితీల గురించి వివరించారు. పొల్యూషన్ యాక్ట్ ప్రకారం సమీపంలోని పెన్నేపల్లి, అతి సమీపంలోని గ్రామాలను రక్షించాలన్నారు. మూడు పొగ గొట్టాల ద్వారా వచ్చే పొగ గ్రామాలను కమ్మేస్తుందన్నారు. కెమికల్స్ వల్ల పొలాలు నాశనం అవు తున్నాయన్నారు. కంపెనీ లారీల వల్ల రహదారులు ఛిద్ర మవుతున్నాయన్నారు. లేబర్ అధికారులు స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలస కార్మికుల నాయకులు పి.మునిరాజా, సిఐటియు నాయకులు గురవయ్య, ఎస్.ముకుంద, జైచంద్ర పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు విశ్వవిద్యాలయాల బృందం

పజాశక్తి - క్యాంపస్

ఏబిఆర్‌ఎస్‌ఎం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు "భారతీయశాస్త్రం, సంస్కృతం - వికసిత్ భారత్ కోసం సాంప్రదాయ జ్ఞానం, ఆధునిక ఆవిష్కరణ" అనే అంశంపై కార్యక్రమాన్ని జనవరి 3-4, కేరళ రాష్ట్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ తిరువనంతపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి సుమారు 600 మంది పైగా అధ్యాపకులు హాజరయ్యారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాల నుంచి సుమారు 20 మంది పైగా పాల్గొన్నారు. రాష్ట్ర టెక్నికల్ సెక్రటరీస్ డాక్టర్ ఎన్. బాలసుబ్రమణ్యం, డాక్టర్ పాండు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు డాక్టర్.నర్సయ్య, వి.శివకష్ణారెడ్డి, నారపరెడ్డి, ఫణీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

'భవిత' పిల్లల్ని ప్రోత్సహిస్తే రాణిస్తారు

బ్రెయిలీ దినోత్సవ సభల్లో వక్తలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

భవిత సెంటర్లలో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే తప్పక రాణిస్తారని ఉయ్ సపోర్టు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బైరాగిపట్టెడలోని భవిత సెంటర్‌లో అంతర్జాతీయ బ్రోయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. డిప్యూటీ ఈవో బాలాజీ ముఖ్య అతిథిగా, ఉయ్ సపోర్టు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు తహసున్నీసా బేగం విశిష్ట అతిథిగా హాజరయ్యారు. హెడ్‌మాస్టర్ మునిశారద, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ భానుమతి, నిర్మల, భవాని, నన్నమ్మ పాల్గొన్నారు. డిప్యూటీ డిఇఒ బాలాజీ మాట్లాడుతూ తమలో ఉన్న శక్తియుక్తులను గుర్తించి బ్రెయిలీ లిపి ద్వారా ఎంతోమంది అంధులు వారి జీవితాలను తీర్చిదిద్దుకుంటున్నారన్నారు. మనిషిలో అంతర్ముఖంగా ఎన్నో శక్తులు దాగి ఉంటాయని, వాటిని గుర్తించినపుడే విజయాలు సాధిస్తారన్నారు. పిల్లలకు క్రయాన్స్, స్టేషనరీ బాక్సులను బహుమతులుగా అందజేశారు.

బిఎన్ కండ్రిగలో... భవిత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో జరిగింది. అంధ విద్యార్థులు, విభిన్న ప్రత్యేక ప్రతిభావంతులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. బహుమతులు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో... మిట్టూరు భవిత కేంద్రంలో నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు మార్కొండయ్యానాయుడు, జయవేలు పాల్గొన్నారు. అనంతరం భవిత కేంద్ర ఐఈఆర్టి ఉపాధ్యాయులు రాజేశ్వరి, మనోహర్ విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు.

తిరువతి(మంగళం)లో...: అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని ప్రజాసాధికారిక ట్రస్ట్ అధ్యక్షుడు బాలాజీ నాయక్ పేర్కొన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను తిరుచానూరులోని నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్లో అంధ బాల బాలికలకు ఎంఎస్ ట్రేడర్స్ గిరిబాబు, శివయ్య ఫుడ్ మర్చంట్ నరేష్ సాగారంతో అంధ బాల బాలికలకు టాకింగ్ వాచ్‌లను అందించారు. అంధులు నిరుత్సాహాన్ని వీడి అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని నవజీవన్ హోమ్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ చైర్మన్ శ్రీధర్ ఆచారి అన్నారు.

ఏర్పేడులో... భవిత కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జె.శోభ, ఐఇఆర్‌పిపి స్వర్ణలత, పి.రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు.

సూళ్లూరుపేటలో.. భవిత కేంద్రంలో ఎంఇఒ 1, 2 శ్రీనివాసులురెడ్డి, ఎన్.శీనయ్య ఆధ్వర్యంలో ఎన్‌పిఆర్‌డి దివ్యాంగ సేవా సంస్థ అధ్యక్షురాలు నాదెండ్ల శాంతకుమారి, ఉపాధ్యాయురాలు భార్గవి, ఎన్.సంధ్య సహకారంతో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రముఖ కంటి డాక్టర్ సాయిబాబా, డెంటల్ డాక్టర్ ఆగజ్యోతి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. దుప్పట్లు, లంచు బాక్సులు పంచిపెట్టారు.

నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్లో

'భళా' అనిపించిన 'బాలోత్సవం'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజాదృష్టి

చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం తదితరాల్లో సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతూ తమ ప్రతిభను చూపేందుకు ఎదురు చూస్తున్న వారికి బాలోత్సవం వేదికైంది. ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి హైస్కూల్ విద్యార్థుల వరకూ వివిధ రంగాలలో పోటీలు నిర్వహించి, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు తిరుపతి బాలోత్సవం పునరంకితమైంది. తిరుపతి యశోదనగర్ కేంద్రంగా బాలోత్సవం అందుకు శ్రీకారం చుట్టింది. 2022 డిసెంబరులో తిరుపతిలో మొట్టమొదటిసారిగా బాలోత్సవం ద్వారా పిల్లల పండగ నిర్వహించింది. 2023 డిసెంబరులో రెండోసారి, 2024 డిసెంబరులో మూడోవ సారి పిల్లల పండుగను నిర్వహించింది. వేలాది మంది విద్యార్థులు ఇందులో పాల్గొని, తమలోని నైపుణ్యాన్ని బహిర్గత పరిచారు. దీంతో విద్యార్థుల్లో చదువుతో పాటు మరో కోణం వెలికి తీసేందుకు ఆస్కారం ఏర్పడింది. మొదటి, రెండో ఏడాది కల్గిన ఆదరణతో మూడో ఏడాది మరింత ఎక్కువ స్థాయిలో పిల్లల పండుగ నిర్వహించాలని బాలోత్సవ కమిటీ నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా కొన్ని నెలలు పాటు తాము అనుకున్న ప్రణాళికను అమలు చేస్తూ ప్రతి పాఠశాల తిరిగి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఈ పోటీల గురించి వివరించారు. అందుకు వారు మరింత ఉత్సాహం చూపి పాల్గొనేందుకు సిద్ధం కావడంతో కొంతమంది దాతల సహకారంతో పిల్లల పండుగకు ఏర్పాట్లు చేశారు. మొదటిగా 2024 డిసెంబరు 21, 22 తేదిలలో నిర్వహించాలని భావించగా తుపాన్లు తీవ్రత దృష్ట్యా 28, 29 తేదీలకు మార్పు చేశారు. అయినా విద్యార్థుల్లో ఆసక్తి ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కంటే మరింత ఉత్సాహం, రెంట్టింపు సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. 6 వేదికల ద్వారా 30 అంశాలలో 70 విబాగాల్లో 3, 4, 5 తరగతులను సబ్ జూనియర్స్‌గా, 6, 7, తరగతులను జూనియర్స్‌గా, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్స్‌గా విభజించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 200పైగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 8వేల మందికిపైగా విద్యార్థులు హాజరై తమ ప్రతిభకు పదును పెట్టారు. న్యాయ నిర్ణేతలను సైతం అవాక్కు పరిచేలా విద్యార్థులు పోటీ పడడం గమనార్హం. తిరుపతి బాలోత్సవం వ్యవస్థాపకులు మల్లారపు నాగార్జున, గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, అధ్యక్షులు నడ్డా నారాయణ, కార్యదర్శి పయ్యావుల జగన్నాథం, ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పిల్లలకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రాంగణం మొత్తం తిరునాళ్లను తలపించింది. జాతీయ నాయకుల వేషదారణలో విద్యార్థులు అలరించారు. పౌరాణిక రాజుల వస్త్రధారణలతో పాటు, సరికొత్త డిజైన్లతో కూడిన వస్త్రాలతో ఫ్యాన్సీ డ్రస్ పోటీలను వేడెక్కించారు. ఇది కదా నిజమైన పిల్లల పండుగ అంటూ అక్కడికి వచ్చిన ప్రతి ఒకరూ బహిరంగంగానే పొగడ్తలతో ముంచెత్తారు.

విజిలెన్స్ నివేదికలో ఏముందో..!

టిడిఆర్ బాండ్లలో భారీ దోపిడీ
తిరుపతిలో రూ.150 కోట్లు నష్టం
707 బాండ్లు ఎప్పటికిస్తారో..?

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మాస్టర్ ప్లాన్ రహదారుల పేరిట తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడినట్లు విజిలెన్స్ విభాగం ప్రాథమికంగా గుర్తించింది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి అధికార పార్టీ నేతలు అస్మదీయులకు అడ్డగోలుగా టీడీఆర్ బాండ్లు కట్టబెట్టడం ద్వారా కార్పొరేషన్ ఖజానాకు రూ.150 కోట్ల నష్టం చేసినట్లు తేల్చింది. త్వరలోనే ఈ నివేదిక ప్రభుత్వానికి అందనుంది. తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, అతని కుమారుడు, నాటి డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి ఈ వ్యవహారం నడిపినట్లు ఆరోపణలున్నాయి. తిరుపతిలో 104 మాస్టర్‌ప్లాన్ రహదారులు నిర్మించాలని ప్రతిపాదించిన నాటి పాలకులు.. 2024 ఎన్నికలకు ముందు 23 రోడ్ల పనులు చేపట్టారు. ఇందుకోసం 1,389మంది నుంచి ఆస్తులను సేకరించారు. 1,149 ఆస్తులే టీడీఆర్ బాండ్ల జారీకి అర్హమైనవి కాగా, అప్పట్లోనే 442 బాండ్లు ఇచ్చేశారు. మరో 707 ఇవ్వాల్సి ఉంది. ఈ బాండ్ల జారీలో కరుణాకరరెడ్డి, అభినయ రెడ్డి తమ స్వప్రయోజనాలతో పాటు అనుచరులకు అనుచిత లబ్ధి చేకూరేలా వ్యవహరించారన్న అభియోగాలున్నాయి. భూమి/ ఆస్తిని నివాసిత ప్రాంతం (రెసిడెన్షియల్ ఏరియా)లో కోల్పోగా, వాణిజ్య ప్రాంతం (కమర్షియల్)లో కోల్పోయినట్లు తప్పుడు రికార్డులు రాయించారు. కార్పొరేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే వైకాపా నేతల ఒత్తిడి మేరకు బాండ్లు జారీ చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు సర్వేయర్లతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి, ఆస్తుల విలువను లెక్కగట్టారు. మొత్తం రూ.850 కోట్ల విలువైన 442 టీడీఆర్ బాండ్లను జారీ చేయగా, వీటి వాస్తవిక విలువ రూ.700 కోట్లేనని విజిలెన్స్ పరిశీలనలో తేలింది. ఖజానాకు రూ.150 కోట్ల మేరకు నష్టం చేస్తున్నట్లు సమాచారం. భూముల విలువ పెంచడంపై సబ్‌రిజిస్ట్రార్‌ను వివరణ కోరినట్లు తెలుస్తోంది. తిరుపతి కార్పొరేషన్ సైతం ఈ వ్యవహారంపై సమాంతరంగా విచారణ జరుపుతోంది.

బాండ్ల కోసం ఎదురుచూపు

మాస్టర్ ప్లాన్ రోడ్ల కోసం స్థలాలు పోయిన బాధితులు టిడిఆర్ బాండ్ల కోసం గత నాలుగు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కీలక ఆదేశాలు రాకపోవడంతో అర్హులకు ఇవ్వడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. తిరుపతి అర్బన్ పరిధిలో జరిగిన రెవెన్యూ సదస్సులోనూ టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని ఎక్కువ వినతులు వచ్చాయి. దీంతోపాటు ప్రతి సోమవారం జరిగే ప్రజా పరిష్కారాల వేదిక కార్యక్రమంలోనూ ప్రజలు తమకు టిడిఆర్ బాండ్లు ఎప్పుడు ఇస్తారని వినతులు వెల్లువ వస్తూనే ఉన్నాయి. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు టిడిఆర్ బాండ్లు త్వరలో ఇస్తామని ప్రకటించారు. సంక్రాంతి తర్వాత టిడిఆర్ బాండ్ల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. టిడిఆర్ బాండ్ల జారీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కమిషనర్ మౌర్య తన వంతు చర్యలను చేపట్టడం జరిగింది. భూములు కోల్పోయిన బాధితులు టిడిఆర్ బాండ్లు తీసుకుని ఎంతోకొంత జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలని నిరీక్షిస్తున్నారు.

పిల్లల ప్రాణాలతో చెలగాటం!

- అంగన్‌వాడీ కేంద్రంలో కృంగిన ఫ్లోరింగ్
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి- కేవీబీపురం: అభం శుభం తెలియని చిన్నారులు చదివే అంగన్‌వాడీ కేంద్రాలు నిర్లక్ష్యపు నీడలు కమ్మేశాయి. చిన్న పిల్లలు ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు ప్రమాదకరంగా మారి హెచ్చరిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదీ కేవీబీపురం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితి..

మండలంలోని పీవీ కండ్రిగ ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్ర భవనం ఫ్లోరింగ్ సుమారు మూడు అడుగులు మేర కృంగి పోయింది. ఈ దుస్థితి గత ఎన్నికల సమయం నుండే వున్నా అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. పిల్లలు కృంగిన వైపు వెళ్లకుండా బ్లీచింగ్ చల్లి హెచ్చరిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు చేపట్టాలని గత 7 నెలలుగా అధికారులను స్థానికులు కోరు తున్నా పట్టించుకున్న పాపాన పోలేదని చిన్నారుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. చిన్నారులకు కూర్చునేందుకు తగిన గదులు లేకపోవడంతో వరండాలో విధిలేక అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వరండాలోనూ ఇదే ప్రమాదం పొంచి వుంది. అడుగుపెడితే కూర్చునే స్థలం కృంగిపోవడానికి సిద్ధంగా వుంది. ఈ కారణంగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పీవీ కండ్రిగ అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు చేపట్టి పిల్లలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని అరికట్టాలని స్థానికులు కోరు తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కృంగిన భూమి

ఎస్‌డబ్ల్యూ పిసి కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

ప్రజాశక్తి- ఏర్పేడు: ఎస్‌డబ్ల్యూ పిసి కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ముసలిపేడు పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని (ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం) కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కే.ఎన్ సత్యనారాయణతో కలిసి పరిశీలించి ఈ సంపద తయారీ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి చేపట్టాల్సిన అంశంపై సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సౌభాగ్యమ్మ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

అడవిలో డంపును గుర్తించిన టాస్క్‌ఫోర్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల శేషాచలం అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్‌ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విష్ణు వర్ధన్ కుమార్ బృందం శుక్రవారం రాత్రి నుంచి తిరుమల శేషాచలం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. తిరుమల ... కూంబింగ్ నిర్వహించారు. ప్రాంతంలో ఒక వ్యక్తి కనిపించాడని, పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నామన్నారు. అతనిని విచారించగా ఒక డంప్ లో దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలు చూపించాడన్నారు. దీనిపై సిఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. అడవిలోని మరికొంత మంది స్మగ్లర్లు ఉన్నట్లు విచారణలో తెలిసిందంతో వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాన్నారు.

యర్రావారిపాలెం: భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్ర అధికారి వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లి సమీపంలో మామిడి తోటలో శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తుండగా దాడి చేసి పట్టుకున్నామని అటవీ శాఖ అధికారులు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ దాడిలో వాహనంతో పాటు 13 ఎర్రచందనం దుంగలతో పాటు చంతీరణ్ అరవింద్ తమిళ స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ ఎర్రచందనం 191 కేజీలు ఉండగా వాటి విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ, సలావుద్దీన్, ప్రదీప్ కుమార్, ఎఫ్‌బిఓలు, ప్రదీప్ చాంద్, రాజేష్ కుమార్, డ్రైవర్లు శంకర్, ప్రభుతేజ పాల్గొన్నారు.

యూరియా కొరతను పరిష్కరించండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండు

ప్రజాశక్తి- కెవిబిపురం: కెవిబిపురం మండలంలో రైతులకు యూరియా కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. డిసెంబరు నెల నుంచి రైతులు నాట్లు, వేరుశనగ పప్పు వేయడం ప్రారంభించారని పంటలకు, రైతులకు యూరియా అవసర మని రైతులకు తగినంత యూరియాను సరఫరా చేయడంలో అధికారుల వైఫల్యం వుందని పేర్కొన్నారు. రైతులకు నిత్యం మేలు చేస్తున్నామని చెప్పే ప్రభుత్వాలు కనీసం యూరియా కూడా సరఫరా చేయలేని స్థితిలో వుందని దుయ్యబట్టారు. రైతులు యూరియా కోసం పిచ్చాటూరు, శ్రీకాళహస్తి లాంటి పట్టణాలకు వెంపర్లాడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. కొంత మంది దుకాణ దారులు కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియాను విక్రయిస్తామని చెబుతుండడంతో రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

పర్యాటక ప్రాంతంలో మద్యం తాగితే జైలే: ఎస్ఐ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఉబ్బలమడుగు జలపాతంలో పర్యాటకులు మద్యం తాగితే జైలుశిక్ష తప్పదని ఎస్ఐ విశ్వనాథనా యుడు హెచ్చరించారు. ఉబ్బలమడుగులోని అటవీశాఖ చెక్ పోస్టు వద్ద వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఉబ్బలమడుగు పరిసర ప్రాంతా లను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను వేయవద్దని కోరారు. వన్యప్రాణులు, పర్యావరణానికి ముప్పు కలిగించొద్దని సూచించారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

ప్రజాశక్తి -రామచంద్రపురం :ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రంజిత్ కుమార్ అన్నారు. శనివారం రాయలచెరువు పేట లో ఉపాధి హామీ పథకం కూలీలకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లను ఓపెన్ చేయడం దాని వల్ల ప్రయోజనాలను వివరించారు. బీమా ప్రాముఖ్యతను తెలిపారు. ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని, బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలని కోరారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రగతి సేవా సంస్థ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జనవరి 1వ తేది నుంచి 12వ తేది వరకు 'ప్రగతి వారోత్సవాలో భాగంగా శనివారం గూడూరు పట్టణంలో అన్ని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గూడూరు బాలాజీ నగర్ శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్, జడ్జిలు గా వ్యవహరించిన వెంకటేశ్వర్లు, ఏలియా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా కెవి కిష్టయ్య విచ్చేశారు. విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చా టూరు: హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరు లోని బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ కు ఎమ్మెల్యే చేరుకొని విద్యార్థినులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హాస్టల్ కు త్వరలో సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, భవనానికి మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు చక్కగా చదువుకునేందుకు అన్నీ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గీత, ఏఎంసీ మాజీ ఛైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, అరణియార్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు రవి రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు వాసు రెడ్డి, నాయకులు పద్దు రాజు, జయచంద్ర నాయుడు, ఎస్.ఎం సురేష్, రవి, రజని, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేక్ పై విమర్శలు అర్థరహితం: మధు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసే గడ్డం వెంకటస్వామి కుటుంబానికి చెందిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ వ్యక్తిగతంగా విమర్శలు చేయడం అర్థరహితమని దళిత నాయకులు మల్లారపు మధు అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక సర్పంచ్ గా కూడా ఎన్నిక కాలేని మందకృష్ణ మాదిగ ఎమ్మెల్యే వివేక్ ను విమర్శిస్తున్నారని, చుండూరు, కారంచేడు, పాదిరి కుప్పం గతంలో మాల మాదిగలకు అండగా నిలిచి న్యాయపోరాటం చేసిన గొప్ప మనస్తత్వం కలిగిన వారు ఎమ్మెల్యే వివేక్ అన్నారు. రాజకీయ లబ్ది కోసం ఎస్సీ వర్గీకరణ పేరుతో చిచ్చును ఆసరాగా చేసుకొని లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్న వారు ఇటువంటి విమర్శలకు దిగితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో రాజశేఖర్, రాజా నాయక్, వినోద్ కుమార్, నరేంద్ర, రామ్మూర్తి, రమణ, సోనీ నాయక్ పాల్గొన్నారు.

హెల్మెట్‌లు తప్పనిసరి: డిఎస్‌పి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వాహనాలు నడిపే వారందరూ తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలని డిఎస్‌పి రవికుమార్ సూచించారు. పుత్తూరు సబ్ డివిజన్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హెల్మెట్ ధరించుకొని రోడ్డు భద్రత, ప్రమాదాల సమయంలో గాయాలను నివారించడంలో హెల్మెట్‌లు కీలక పాత్ర పోషిస్తాయనే సందేశాన్ని వ్యాప్తి చేసే లక్ష్యంతో చురుకైన ప్రజల భాగస్వామ్యంతో మోటార్ సైకిల్ ర్యాలీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సిఐ సురేంద్ర నాయుడు, సబ్ డివిజన్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు. వెంకట్ పెరుమాళ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి- ఏర్పేడు: స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాపానాయుడు పేట ఉన్నత పాఠశాలలో15 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ పేద విద్యార్థుల పట్ల చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, పంపిణీ చేసిన సైకిల్స్ ను సక్రమంగా సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు.

క్వారీ కాలుష్యం నుండి కాపాడండి

రెవెన్యూ సదస్సులో రైతుల నిరసన

ప్రజాశక్తి - కెవిబిపురం: కంకర క్వారీ నుండి వెలువడే విష, వ్యర్థ, రసాయన, కాలుష్యాల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, కలుషిత నీటిని తాగే పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి క్వారీల కాలుష్యం నుండి ప్రజలను రక్షించాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి సిపిఎం, టిడిపి నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. కెవిబిపురం మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపం లోని పెరిందేశం రెవెన్యూ లోని వీజే ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్వారీ కాలుష్యం నుండి పంటలను, ప్రజలను కాపాడాలని గ్రామస్తులు టిడిపి, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో బ్రాహ్మణపల్లి, గురుకుల కండ్రిగ గ్రామాల రైతులు పాల్గొని గ్రామానికి సమీపంలో ఉన్న కంకర క్వారీ నుంచి వెలువడే విష వ్యర్థ, రసాయనాల, కాలుష్యాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, జల కాలుష్యం వల్ల ఆ నీళ్ల తాగిన పశువులు, పంటలు రోగాల బారిన పడుతున్నాయని అధికారుల ఎదుట మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ విజయ్ కుమార్ నాయుడు, సిపిఎం కార్యదర్శి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారీ యాజమాన్యానికి ఎన్నిసా ర్లు చెప్పినా పట్టించుకోలేదని రైతులు వాపోయారు. శబ్ద కాలుష్యం వల్ల తమ నివాస ఇల్లు కూడా పగుళ్ల ఏర్పడుతున్నా యని ఆందోళన చెందారు. క్వారీ నుండి వెలువడే దుమ్ము, ధూళి వల్ల గాలి కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తక్షణమే క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని గ్రామస్తులను కాపాడాలని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారు మునిరత్నంకు టిడిపి మండల అధ్యక్షులు రామాంజల నాయుడుకు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపినాథరెడ్డికి, జనసేన మండల అధ్యక్షులు థామస్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, గ్రామంలోని రైతులు మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ విజయ్ కుమార్ నాయుడు, జయప్రకాష్ నాయుడు, శ్యామ్ నాయుడు, రఘుపతి నాయుడు, ధనంజయలు నాయుడు, దొర వేలు, గురునాథం, ఎర్ర బాబు, మనోహర్ కొండేటి గంగయ్య, వీరాస్వామి, వెంకటయ్య, వెంకటస్వామి, చిన్న సిద్ధయ్య పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం, టిడిపి నాయకులు

ఆక్రమిత భూములు పేదలకు పంపిణీ చేయండి

తహశీల్దారుకు గండవరం సుష్మా రెడ్డి వినతి

కోట : తిన్నెలపూడి పంచాయతీలో ఆక్రమిత శివాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని తిరుపతి పార్లమెంట్ మహిళా విభాగ అధికార ప్రతినిధి గండవరం సుష్మా రెడ్డి కోరారు. శనివారం కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయ తీలో శనివారం నిర్వహిం చిన రెవెన్యూ సదస్సులో గండవరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ తిన్నెల పూడి పంచాయతీలో భూమిలేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న శివాయి భూము లను పేదలకు అందిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోట తహశీల్దారు కే జయ జయరావును కోరారు. తిన్నెలపూడిలో ఇసుక దందాను అరికట్టాలని తహశీల్దారు జేజే రావు, కోట ఎస్ఐ పవన్‌కుమార్‌ల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన తహశీల్దారు, ఎస్ఐలు తిన్నెలపూడి పంచాయతీలో ఇసుక దందా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మాట్లాడుతున్న గండవరం సుష్మా రెడ్డి

స్థలం ఆక్రమితులపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

గూడూరు టౌన్ : స్థల ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. స్థానిక ఓజిలి మండలంలో గద్దగుంట గ్రామం లో రెవెన్యూ సదస్సు సందర్భంగా తహశీల్దారుకి దళిత భూమి సమస్యపై సిపిఎం గూడూరు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందిం చా రు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పల్లూరు వెంకటేశ్వర్లు స్థానికంగా 20 సంవత్సరాలు నుండి ఎస్సీ అరుంధతి వాడలో నివసిస్తున్నాడు నెల్లూరు జిల్లా జొన్నవాడకు చెందిన పెంచలయ్య కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి 25 సెంట్లు ఆక్రమించడం దౌర్జన్యంగా వెంకటేశ్వర్లుపై దాడికి పాల్పడ్డాడని, భూమిని ఆక్రమించాడని వెంటనే వెంకటేశ్వర భూమిని ఇవ్వాలని గద్దగుంట గ్రామంలో కలిశారు. ఓజిలి పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి పేదలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి, శ్రీనివాసులు ఆర్, శ్రీనివాసులు ఎస్, సురేష్, ముత్యాలయ్య అడపాల, ప్రసాద్ గుర్రం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

కోట : కోట మండలంలోని దిన్నెలపూడి పంచాయతీలో తిరుపతి పార్లమెంట్ మహిళా విభాగ అధికార ప్రతినిధి గండవరం సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కోట తహశీల్దారు కే.జె జే రావు,ఎస్ఐ పవన్ కుమార్ ఆర్ ఐ మధులత, డిప్యూటీ తహశీల్దారు పఠాన్ అజ్మతుల్లాఖాన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ తిన్నెలపూడిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ కిన్నెలపూడిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పిల్లలను మంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ బాధ్యత అందరిపై వుందని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ పేర్కొన్నారు. శనివారం కిశోర వికాసంపై పుత్తూరు మున్సిపల్ స్థాయి శిక్షణ పుత్తూరు పరిధిలోని అప్పర్ ప్రైమరీ స్కూలు టీచర్లకు, జూనియర్ కాలేజీ లెక్చరర్లకు, వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా సంరక్షణ కార్యదర్శి అంగన్‌వాడీ టీచర్లకు ఒక రోజు శిక్షణ కిశోర వికాసంపై మున్సిపల్ కార్యాలంలో నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ మంజునాథ గౌడ్ మాట్లాడుతూ కిషోర వికాసం ప్రస్తుత పరిస్థితులలో పిల్లలకి చాలా అవసరం అని, వారిని మంచి పౌరులుగా .తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. సిఐ మాట్లాడుతూ యువత సైబర్ క్రైమ్ బారిన పడి మాదకద్రవ్యాలకు తొందరగా అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం ఎంఈఓ తిరుమల రాజు మాట్లాడుతూ కిశోర బాలికలను సన్మార్గంలో నడిచేందుకు ప్రణాళికలు రూపొందిం చాల న్నారు. మెడికల్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ఆర్ కే ఎస్ కే ప్రోగ్రామ్ ద్వారా పిల్లలకి ఆరోగ్య సంరక్షణ చేస్తామని, పోషకాహారం ఆవశ్యకత గురించి తెలిపారు. తహశీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుక్త వయసు పిల్లలు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుదారి పడుతున్నారని వారిని సరి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి సంధ్య, బి గీతాంజలి అనిత కిశోర బాలికల గ్రూపు ఏర్పాటు అవగాహన బాలికల ఆరోగ్యం సాధికారత దిశగా వేసే అడుగుకు కిశోర వికాసం ద్వారా సహాయం చేయడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బందులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ మంజునాథ్ గౌడ

ఉద్యానశాఖ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఉద్యానశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యానశాఖ అధికారి శివకుమారి రైతులను కోరారు. మంచి విత్తనాలు మొదలుకొని పంటలు పెంచడం, సస్యరక్షణ, మేలైన దిగు బడులు, నాణ్యమైన ఉత్పత్తి, వాటినిల్వ, మార్కెటింగ్ వరకు ప్రతి అంశంలోనూ రైతులకు సబ్సిడీలిచ్చి ఉద్యానశాఖ ప్రోత్సహిస్తోంది. నీటి కుంటలు, కోల్డు రూమ్‌లు, సోలార్ కోల్డు రూమ్‌లు, పండ్లు మాగబెట్టు గదులు, బ్యాంకు రుణ సహాయంతో కలెక్షన్ సెంటర్లు, పాలీ హౌస్‌లకు సబ్సిడీలు అందిస్తున్నామని కావలసిన రైతులు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

కరుణాకర్ రెడ్డికి మేయర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పద్మావతి పురంలోని కరుణాకర్ రెడ్డి స్వగృహంలో మేయర్ డాక్టర్ శిరీష శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు తులసి యాదవ్, సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

కరుణాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్

వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడుగా రాధాకృష్ణా రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడిగా మెట్టా రాధాకృష్ణ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. వైసిపి ఆవిర్భావం నుండి 2014,2019,2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో వైసిపి అభ్యర్థులుగా పోటీ చేసిన ఎమ్మెల్యేల గెలుపులో ఆయన నాయకులతో కలిసి సమర్థవంతంగా పని చేసి గూడూరు మండలంలో అత్యధిక మెజార్టీ తీసుకుచ్చేందుకు కృషి చేసారు.ఆయన పార్టీకి చేసిన కృషిని గుర్తించి పార్టీ అధిష్ఠానం జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించింది.ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని తిప్పవరపాడు లోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు.

పర్యాటక రంగం అభివృద్ధికి కాన్ఫరెన్స్

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండల పరిధిలోని ఐఐటి కళాశాల క్యాంపస్‌లో ఏపీ టూరిజం అథారిటీ, జిల్లా పర్యాటక కౌన్సిల్ తిరుపతి ఆధ్వర్యంలో కలెక్టర్, డిటిసి ఛైర్మన్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన తిరుపతి జిల్లాలో మైస్ (మైస్ – మీటింగ్స్ , ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్స్) పర్యాటక రంగాన్ని అభివృద్ధికి, ప్రోత్సాహ దిశగా ఉన్న అవకాశాలు, ట్రెండ్స్, ఛాలెంజెస్ వంటి అంశాలపై వన్డే కాన్ఫరెన్స్ శనివారం నిర్వహించారు. పలు యూనివర్సిటీల ప్రతినిధులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ రంగ ప్రతినిధులు, ఆతిథ్య రంగ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రావెల్ అసోసియేషన్ ప్రతినిధులు, శ్రీ సిటీ తదితర భాగస్వాములు ఒకరోజు కాన్ఫరెన్స్ నిర్వహించ గా ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, పలువురు పాల్గొన్నారు.

అసలైన చదువుల తల్లి సావిత్రిబాయి

ప్రజాశక్తి - క్యాంపస్ : పేద బడుగు బలహీన వర్గాల చదువులలో నేటికీ సజీవంగా వెలుగుతున్న సావిత్రి బాయి పూలెకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. చదువుల తల్లి ప్రసాదించిన విద్య ఆయుధంతోనే దేశ భవిష్యత్తును నిర్మించాలని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నారాయణ గర్ల్స్ క్యాంపస్, చంద్రగిరి ఎస్ సి, ఎస్ టి బిసి హాస్టల్ అమ్మాయిల హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ విద్యా, సమాన అవకాశాలు, మహిళ హక్కులు నేటికీ సంపూర్ణంగా అమలు కావట్లేదని, ఆనాడు స్త్రీ విద్యా కోసం పూలె ఎంతో కృషి చేయడం ద్వారానే కొంత వరకైనా నేడు అమ్మాయిలు విద్యాలో రాణిస్తున్నారన్నారు. ఇంకా నూతన విద్యా విధానం 2020వల్ల ప్రాథమిక, సెకండరి విద్యలో బాలికల డ్రాప్ ఔట్ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సావిత్రి బాయి పూలె ఆశయాలను నేటి విద్యార్థినులు కొనసాగించడం అంటే మహిళలు అందరికీ సమాన అవకాశాలు, విద్యా, మహిళా హక్కులు కోసం పరితపించాలని అన్నారు. చంద్రగిరి బిసి హాస్టల్‌లో ప్రత్యూష అనే చిన్నారి 5 వ తరగతి విద్యార్థిని పూలె స్ఫూర్తి తో తాను బాగా చదివి డాక్టర్ అవుతాను అని, ప్రజా సేవ చేస్తా అని అద్భుతమైన ఆశ్చర్య కరమైన ఉపన్యాసం చేసి అందరిని ఆకట్టుకుంది.

అర్హులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలను వెలికి తీసి అర్హులకు న్యాయం చేయాలని తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు గాలి మురళి నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు పంచాయతీలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు గాలి మురళి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తొట్టంబేడు పంచాయతీ వేదికగా జరిగిన భూ అవకతవకలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ లైన్లో రికార్డులు మార్చేశారని మండిపడ్డారు. స్థానికేతరులకు పట్టాలు సృష్టించారని వాపోయారు. వారికి తొట్టంబేడులో గృహాలు మంజూరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ భూ అవకతవకలన్నిటిపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. తహశీల్దార్ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోండి: మణిగండన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విద్యుత్ భారాలను తగ్గించుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ సోలార్ వెండర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.మణిగండన్ కోరారు. శనివారం ఓ ప్రైవేటు హోటల్లో అసోసియేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గృహ విద్యుత్తు వినియోగదారులకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం చాలా ఉపయోగకరమని, మిద్దెపై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ సిస్టం అమర్చుకోవడానికి వినియోగదారులకు తగిన అవగాహన, సహకారాలను తమ అసోసియేషన్ అందిస్తుందన్నారు. రాయితీతో కేంద్ర ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని ప్రజలు అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా మధు, కోశాధికారిగా కిషోర్ ఎందుకయ్యారు. మరింత సమాచారం కోసం 9885475551 నెంబర్ ను సంప్రదించాలన్నారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆప్కాస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం- 2025 క్యాలెండర్‌ను విసి చాంబర్లో శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉప కులపతి ఆచార్య జెవి రమణ, రిజిస్ట్రార్ రవికుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఇన్‌ఛార్జి విసి ఆచార్య రమణ మాట్లాడుతూ ఆప్కాస్ సంఘం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పనిచేసే ఉద్యోగుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం, కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతోందని, వారి న్యాయమైన సమస్యలు పరిష్కారానికి వర్సిటీ తరపున వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానని తెలిపారు. అప్కాస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు చిన్న బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి సాయిలక్ష్మి, నాయకులు ముదిరాజ్, గంగయ్య, బాబు , సుభాష్, నందు కిషోర్, గురు కుమార్, మురళి నాయుడు, రాజారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ప్రజాశక్తి దినపత్రిక 43 సంవత్సరాలుగా ప్రజల కోసం నిత్యం సమాజంలో బలహీన ప్రజల కోసం రోజు కొత్త కొత్త కథనాలు సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే దినపత్రిక ప్రజాశక్తి దినపత్రిక మాత్రమేనని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరు టిడిపి కార్యాలయంలో ప్రజాశక్తి 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక 43 సంవత్సరాలుగా ప్రజల కోసం, ,సమాజంలో బలహీనుత కోసం కొత్త కొత్త కథనాలతో వెలుగులోకి వస్తోందన్నారు. ప్రజాశక్తి ప్రతి సంవత్సరం క్యాలెండర్లు ముద్రించి అందరికీ ఇవ్వడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమాలు టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇలంగోవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్దు రాజు, జయ చంద్రనాయుడు, వాసు రెడ్డి, చిన్న ,రవి, ఢిల్లీ,వినాయగం, రమేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీవెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి విసి

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) TIRUPATI
O.E.P.NO. 03 OF 2023
O.S.NO. 190 OF 2018
(Of Additional Senior Civil Judge, Ongole)
Between:
Juvvisetty Nagavardhan Babu ...**Decree Holder**
And:
A. Lokeswari ...**Judgment Debtor**
NOTICE UNDER ORDER XXI RULE 22 OF CPC TO THE JUDGMENT DEBTOR
To
A. Lokeswari, W/o M.Anbu, D/o T.N. Kannaiah, D.No. 14-1, Flat No. 503, Kalasam residency, N.T.R. colony, Sainagar village panchayat, Tirupati rural mandal, Tirupati District.
Please take notice that the Decree Holder herein instituted the above Execution Petition against you for sale of E.P schedule mentioned property to realize the E.P. amount. The Hon'ble Court ordered notice Under Order XXI Rule 22 of CPC to you. Hence you are hereby directed to appear before the above said court on 08-01-2025 at 10-30 A.M. either in person or through your pleader and file your objections, in default of your appearance on 08-01-2025 before the above said mentioned court the above Execution Petition will be heard and determined in your absence.
Hearing Date: On 08-01-2025 at 10-30 A.M.
T. Bhanusundar, MBA LLB
Advocate for the Decree Holder

మహారాజశ్రీ ఫ్యామిలీ జడ్జి కమ్ 5 అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు విశాఖపట్నం
ఎఫ్.సి.ఒ.పి. నెం. 832/2023
బిట్వీన్ :
శ్రీమతి వినుకొండ (బోర) రమాదేవి ...వాది
మరియు
వినుకొండ రవి & ఇతరులు .... ప్రతివాదులు
నోటీసు
టు
1. వినుకొండ రవి తండ్రి బాలు, డోర్ నెం.18-3-53/ఏరు ఖాది కోలనీ, తిరుపతి, చిత్తూరు.
2. వినుకొండ బాలు తండ్రి పేరు వాదికి తెలియదు డోర్ నెం.18-3-53/ఏరు ఖాది కోలనీ, తిరుపతి, చిత్తూరు
3 వినుకొండ గిరిజ తండ్రి బాలు, డోర్‌నెం.18-3-53/ఏరు ఖాది కోలనీ, తిరుపతి, చిత్తూరు
పై నెంబరు గల ఎఫ్ ఒపినెం. 832/2023 రిటర్న్ ఆఫ్ డౌరీ కొరకు దాఖలు చేసుకున్న కేసులో మీ హాజరు నిమిత్తము ఎన్ని పర్యాయములు మహారాజ శ్రీకోర్టు వారు సమన్లు జారీ చేసియున్నప్పటికీ ఉద్దేశ్య పూర్వకముగా మీరు కోర్టు వాయిదాలకు హాజరు కాలేనందున మహారాజశ్రీ కోర్టువారు అనుమతి మేరకు ఈ నోటీసును పత్రికా రూపేణా మీకు తెలియజే యునది ఏమనగా **తేది 25-02-2025** నాడు **ఉదయం 10.30ని॥లకు** సదరు పైన ఉదహరించిన కోర్టులో కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెనులేని యెడల మీపరోక్షమున కోర్టుఇచ్చిన తీర్పునకు బాధ్యులు అగుదురు.
కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వి.సురేష్‌కుమార్,
ఎమ్. రవి కుమార్
(న్యాయవాదులు)
విశాఖపట్నం
విశాఖపట్నం
04-01-2025
సెల్ నెం. **99485 46899**

మహారాజశ్రీ ఫ్యామిలీ జడ్జి కమ్ 5 అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు విశాఖపట్నం
ఎఫ్.సి.ఒ.పి. నెం. 824/2023
బిట్వీన్ :
శ్రీమతి వినుకొండ (బోర) రమాదేవి ...వాది
మరియు
వినుకొండ రవి .... ప్రతివాదులు
నోటీసు
టు
వినుకొండ రవి తండ్రి బాలు, డోర్ నెం.18-3-53/ఏరు ఖాది కోలనీ, తిరుపతి, చిత్తూరు.
పై నెంబరు గల ఎఫ్ ఒపినెం. 824/2023 విడాకుల కొరకు దాఖలు చేసుకున్న కేసులో మీ హాజరు నిమిత్తము ఎన్ని పర్యాయములు మహారాజశ్రీ కోర్టువారు సమన్లు జారీ చేసియున్నప్పటికీ ఉద్దేశ్య పూర్వకముగా మీరు కోర్టు వాయిదాలకు హాజరు కాలేనందున మహారాజశ్రీ కోర్టువారు అనుమతి మేరకు ఈ నోటీసును పత్రికా రూపేణా మీకు తెలియజేయునది ఏమనగా **తేది 25-02-2025** నాడు ఉదయం 10.30 ని॥లకు సదరు పైన ఉదహరించిన కోర్టులో కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని, మీ తరపున్యాయ వాది గారి ద్వారా గాని హాజరు కావలెనులేని యెడల మీ పరోక్షమున కోర్టు ఇచ్చిన తీర్పునకు బాధ్యులు అగుదురు.
కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వి. సురేష్ కుమార్
ఎమ్. రవి కుమార్
(న్యాయవాదులు)
విశాఖపట్నం
విశాఖపట్నం
తేది.04-01-2025
సెల్ నెం. **99485 46899**

గూడురు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు గూడూరు
A.S No.2/2020
పలగాటి దశరథరామిరెడ్డి ...**అప్పీలెంట్**
వర్సెస్
1. కసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మరియు ఇతరులు ...**రెస్పాండెంట్లు**
నోటీసు
To
కసిరెడ్డి సరోజమ్మ, భర్త మస్తాన్‌రెడ్డి, కొక్కుపాడు గ్రామం, కోట మండలం, తిరుపతి జిల్లా.
అప్పీలెంటు పై నెంబరు అప్పీలు పై కోర్టులో మీమీద దాఖలు చేసి యున్నందున మీకు నోటీసు నిమిత్తం తే 23.01.2025దిన వాయిదా ఉన్నందున మీరు సదరు తేదిన ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున అప్పీలు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది 23.01.2025
ఇట్లు
పి.భాస్కరరావు
అడ్వకేట్, గూడూరు.

మహారాజా రాజశ్రీ తిరుపతి 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు
O.S.No. 200/2024
యస్.ఖలీల్ బాషా మరియు ఇతరులు ...**వాదులు**
వర్సెస్
ఎ.నాగరాణి మరియు ఇతరులు ...**ప్రతివాదులు**
3వ ప్రతివాదికి సమన్లు
ఎ.బాలశంకర్, తండ్రి ఎ. సుబ్రమణ్యం, నివాసము ప్లాట్ నం.502, పద్మావతి హెూమ్స్ అపార్ట్మెంట్స్, యోగిమల్లవరం, తిరుచానూరు, తిరుపతి రూరల్ మండలం మరియు జిల్లా.
పైన కనబరిచిన కోర్టువారి ఆదేశాలమేరకు, పై దావా యందు 3వ ప్రతివాది, 09/01/2025 న ఉ.10:30 ని.లకు ప్రత్యక్షంగా కానీ, సదరు ప్రతివాది యొక్క న్యాయవాది ద్వారాగాని, హాజరు కావలసిందిగా ఆదేశించడమైనది. లేనిచో పై దావా ఏకపక్షంగా నిర్ణయింపబడుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది :09/01/2025.
జి.శ్రీనివాసులు గౌడ్
జి. జ్యోత్స్న
న్యాయవాదులు, తిరుపతి
సెల్: 99669 88228